కె. బాలగోపాల్

# నక్సలైట్ ఉద్యమం వెలుగునీడలు

PERSPECTIVES

# ఇందులో


| | | |
|---|---|---|
| | ఈ పుస్తక ప్రయోజనం ... జి. హరగోపాల్ | 7 |
| 1. | తిరిగి తిరిగొచ్చింది | *17* |
| 2. | పీపుల్స్ ఎన్‌కౌంటర్ | *26* |
| 3. | విప్లవ హింస - హక్కుల దృక్పథం | *39* |
| 4. | తెలంగాణలో వంద గొంతులు వినిపించాలి | *56* |
| 5. | చీకటికోణాలు | *61* |
| 6. | వేంపెంట గురించి ఇంకొంచెం | *150* |
| 7. | ఫ్యాక్షన్లు - ప్రజా ఉద్యమాలు | *154* |
| 8. | ఈ హత్యలు ఆపండి | *161* |
| 9. | ఒక అబ్రహాం కథ | *165* |
| 10. | వీరయ్య మరణం | *169* |
| 11. | నిషేధాల నుండి తెలంగాణకు విముక్తి ఎప్పుడు? | *174* |
| 12. | నియోగి సంస్మరణ | *178* |
| 13. | ప్రాణం 'ఖరీదు' వారికెంతో వీరికీ అంతే | *182* |
| 14. | విషాద వలయం | *187* |
| 15. | చర్చలు ఎవరికి అవసరం? | *191* |
| 16. | లైసెన్స్డ్ హంతకుల ప్రమాదం | *195* |
| 17. | పాత ప్రశ్నలే మరొకసారి | *198* |
| *18.* | ఇది మనందరి సమస్య కూడ | 202 |
| 19. | భ్రమలే అయితే వాటి వెంట పరుగులు తీయడం దేనికి? | 206 |

20. రాజకీయ స్వేచ్ఛ పత్రికలకు ఉంటే చాలునా? 210
21. ఇది చేతకాని ప్రభుత్వమా? లేకపోతే నీతిలేని ప్రభుత్వమా? 214
22. ప్రజలు మాత్రమే త్యాగాలెందుకు చేయాలి? 219
23. కరువు, కరువు పనులు, కరువు దాడులు 223
24. పిల్లికి చెలగాటం 227
25. విననివారికి హితోక్తులు 231
26. చర్చలకు కూర్చునే ముందు...
భూమి సమస్యను అధ్యయనం చేయండి 235
27. చర్చల గురించి ఇంకొంచెం... 239
28. స్వరణ్‌జిత్ సేన్‌గారి దువ్వెన 243
29. 'కోవర్టులు' ఆగేనా? 247
30. దంతెవాడ దమనకాండ ఇంకెంత కాలం? 251
31. ఛత్తీస్‌గఢ్: హితవు చెప్పగల బుద్ధిజీవుల కోసం... 259
32. బస్తర్ మారణకాండ ఇప్పట్లో ఆగేనా? 263
33. నక్సలైట్ ఉద్యమం భవిష్యత్తే కాదు...
ప్రజా ఉద్యమాల భవిష్యత్తు ఏమిటి? 267
34. అధికారం, అహంకారం, అవకాశవాదం... 272
35. శ్రీకాకుళ ఉద్యమం: భవిష్యత్‌పై చర్చను రేకెత్తించింది 276
36. నక్సలైట్ ఉద్యమం 279
37. ప్రజాస్వామ్య పునాదులపైనే సోషలిజం 290
38. లాల్‌గఢ్: ఎవరి బాధ్యత ఎంత? 294
39. ఈ వేట ఆపమని నినదిద్దాం 298
40. ప్రజాస్వామికంగానే జవాబు చెప్పండి 302

# తిరిగి తిరిగొచ్చింది

మళ్ళీ మొదలయిన నిర్బంధం మీద ఇది రిపోర్టు కాదు. ఎందరిని చంపారో ఎట్లా చంపారో వివరించే పట్టిక కాదు. రిపోర్టులు రాసుకున్న తరువాత, పట్టికలు తయారుచేసుకున్న తరువాత, ప్రజాస్వామిక వాదులంతా అన్ని విషయాలూ విడమరచి చెప్పినా చివరికి చెన్నారెడ్డి ఇట్లా చేసాడే అని కొంత మనస్తాపం చెందిన తరువాత గడచిన సంవత్సర కాలం చరిత్రను నెమరువేసుకొని ఆలోచించడం అవసరం.

పాలకవర్గాలకు నీతి లేకపోయినా కనీసం ఇంగితం ఉంటుందని ఆశిస్తాం. ప్రజల క్షేమాన్ని కాకపోయినా కనీసం తమ క్షేమాన్నయినా కాంక్షిస్తారని భావిస్తాం. కాని వాళ్లు స్వల్పకాల ప్రయోజనాలే తప్ప దీర్ఘకాల శ్రేయస్సును గురించి ఆలోచించే స్థితిలో లేరని అర్థం చేసుకోవడానికి కొంత కాలం పడుతుంది. పాలక వర్గాలలోని వివిధ ముఠాలను సమానంగా సంతృప్తిపరచడం వాళ్ల ఐక్యతకే అవసరం అని ఏ అణాకాణీ పత్రికా సంపాదకుడయినా చెప్పగలడు. అయితే అధికారానికి వచ్చిన తొమ్మిది నెలల తరువాత కూడ చెన్నారెడ్డి తన ప్రభుత్వంలోని అన్ని లాభదాయకమయిన శాఖలనూ తన దగ్గరే ఉంచుకున్నాడు. ఎక్సైజ్, అడవులు, రెవెన్యూ, హోం - అన్నీ తనవే. జనార్దన రెడ్డినీ శ్రీనివాసులు రెడ్డినీ విడతలు విడతలుగా అవమాన పరుస్తాడు. 'కల్లోలం' ఉందనయినా కరీంనగర్‌ను గుర్తించడు. రాజశేఖరరెడ్డి ఉన్నాడని కసికొద్దీ కడపను గుర్తించడు.

ఇది దోపిడీ రాజ్యం మాత్రమే కాదు. దీర్ఘకాల ప్రాతిపదికగానీ దానికి అవసరమయిన సంయమనంగానీ లేకుండ ఎక్కడికక్కడ ఎంత దొరికితే అంత కబళించే రాజ్యం. తన అంతర్గత క్షేమం గురించి సహితం ముందుచూపు లేని పాలన. ఇక ప్రజా ఉద్యమాల విషయంలో దీనికి ముందుచూపు రమ్మంటే ఎక్కడి నుండి వస్తుంది? అయినా 'కర్మణ్యేవాధికారస్తే' అని నమ్మిన జాతి కాబట్టి చెప్తూనే ఉంటాం. నీ మంచి కోసమే, నీ శాంతిభద్రతల కోసమే, నీ పరిపాలన యోగక్షేమాలను దృష్టిలో పెట్టుకునే చెప్తున్నామని చెప్తాం (వినకపోతే నువ్వే చెడిపోతావని చెప్తాం). మనసులో మట్టుకు వినకపోతే వాడు చెడినా చెడకున్నా ప్రజలు మరొక పర్యాయం హింసకు గురవుతారన్న భయం ఉంటుంది. నిజానికి అందుకోసమే చెప్తాం. నీ మంచి కోసమేనని నచ్చజెప్పి ప్రజలకు మేలు చేద్దామని ఆశిస్తాం. మనం తెలివయిన వాళ్లమనుకుంటే వాడికి మట్టుకు తెలివి లేదా?

'స్వేచ్ఛను దుర్వినియోగం చేశారు' అంటాడు. అందుకని పిల్లవాడు సైకిల్ పాడు చేస్తే తీసేసుకున్నట్టు దాన్ని తీసేసుకున్నాడట. 'మరి నువ్వు సద్వినియోగం చేస్తున్నావా' అని అడగకూడదు. వాడు తన స్వేచ్ఛను పుట్టుకతో పొందాడు కాబోలు! ప్రజలు మాత్రం వాడి నుండి భిక్షగా పొందారు! 'నేను మీటింగ్‌లు పెట్టుకోనిస్తే నన్నే తిడతారా?' అంటాడు. ప్రజలు మాత్రం 'మేము వోట్లు వేస్తే మమ్మల్నే చంపుతావా' అనకూడదు. చంపడం రాజధర్మం. 'నా దగ్గర లైసెన్స్ తీసుకోకుండ తుపాకులు కొంటారా?' అంటాడు. 'మరి నువ్వు మమ్మల్ని చంపేవాళ్లకు లైసెన్స్‌లు ఇస్తావు గానీ మాకు ఇయ్యవు కదా' అని అడగకూడదు. ఆస్తులు ఉండేవాళ్లకు ఆత్మరక్షణ గానీ దిక్కుమాలిన వాళ్లకు కూడనా? 'మీ అవసరాల కోసం మా వాళ్లనుండి డబ్బులు వసూలు చేసుకుంటారా?' అంటాడు. 'మరి మావాళ్ల దగ్గర లేవు కదా' అనకూడదు, 'మీ దగ్గరుండేదంతా మాదే కదా' అని కూడ అనకూడదు. అది అధిక ప్రసంగం అవుతుంది. 'పోనీ కదా అని ఎన్‌కౌంటర్లు ఆపేస్తే మా వాళ్ల భూములు ఆక్రమించి మీ వాళ్లకు పంచుతారా' అంటాడు. 'మరి మా వాళ్ల భూములు కబ్జా చేసుకొని మీలో మీరు పంచుకోవడం లేదా' అని ఎదురుప్రశ్న వేసే అవకాశం మీకుండదు. ఈ లోపల మిమ్మల్ని 'టాడా' కింద జైల్లో పెడతాడు. 'మీరే కోర్టులు పెట్టి న్యాయ నిర్ణేతలూ ధర్మ నిర్దేశకులూ అవుతారా' అంటాడు. 'సమాంతర ప్రభుత్వాలు నడుపుతారా' అంటాడు. 'మీలో ఈ పని చేయని వాళ్లెవరయినా ఉన్నారా' మీరు అని అడగకూడదు. చిత్తూరులో చెంగారెడ్డి, తాడిపత్రిలో దివాకరరెడ్డి, పులివెందులలో రాజశేఖరరెడ్డి, నరసరావుపేటలో కృష్ణారెడ్డి - వీళ్లు నడుపుతున్నవి సమాంతర ప్రభుత్వాలు కావా అని అడగకూడదు.

# తెలంగాణలో వంద గొంతులు వినిపించాలి

వార్తలు రాయమంటే కథలు రాసి పంపిస్తే సంపాదకులు ఒప్పుకోరు. అందరి కథలూ అచ్చు వేయాలంటే ఎనిమిది పేజీల పేపరు ఎనభై పేజీలయినా సరిపోదని న్యాయంగానే అభ్యంతరం చెప్తారు. అయినా, అడ్వర్టైజ్‌మెంట్లు పోను, సినిమా బొమ్మలూ వ్యాఖ్యలూ పోను, రాజకీయ నాయకుల రచ్చలూ రగడలూ పోను కథలు అచ్చువేయడానికి పేపర్లో చోటెక్కడుంటుంది? పేజీలు ఎనిమిదయితేనేం ఎన్నయితేనేం?

ఉత్తర తెలంగాణలో పనిచేసే విలేఖర్లకు - ముఖ్యంగా చిన్న ఊర్లలో పనిచేసే గ్రామీణ విలేఖర్లకు - ఇంకొక ఫిర్యాదు కూడ ఉంది. తాము పంపించే వార్తల ప్రాముఖ్యాన్ని బేరీజు వేసే 'డెస్క్' సిబ్బందిలో అధిక భాగానికి ఆ నక్సలైట్ల కార్యక్షేత్రాన్ని గురించి, అక్కడి సమస్యల గురించి అంచనా ఉండదని. నిజానికి వారిలో చాలామంది తెలంగాణేతరులే. వాళ్ళకు నక్సలైట్లు ఒక్కొక్కసారి హింసోన్మాదులు గాను, ఒక్కొక్కసారి రొమాంటిక్ హీరోలుగాను, ఒక్కొక్కసారి దారి తప్పిన సోదరులుగాను, ఒక్కొక్కసారి తమ తుపాకులతో న్యాయాన్ని నిలబెట్టే అభినవ అవతార పురుషులుగాను కనిపిస్తారు. ఆ తెరలను ఛేదించుకొని అక్కడి ప్రజలనూ ప్రజా జీవితాన్ని చూడలేని వారు అక్కడి వార్తల ప్రాముఖ్యాన్ని అంచనా వేయలేరు. (ఆ తెరలు నెలకొనడంలో నక్సలైట్ల బాధ్యత కూడ లేకపోలేదు).

వార్త మాత్రం సేకరించి వచ్చేసే విలేఖరికి ఇదేదీ పెద్దగా బాధ కలిగించదు. అది 'సింగిల్ కాలం' వార్తా లేక 'డబుల్ కాలం' వార్తా

అని నిర్ధారించుకొని అంతమేరకు మాత్రమే విషయ సేకరణ చేసి పెన్నూ పుస్తకం మూసేసి లేచి వెళ్లిపోయే విలేఖరి మనసులో ఆనాటి వార్తలను బస్సెక్కించేసిన తరువాత వాటి అవశేషాలేమీ మిగలవు. ఆ విలేఖరి ధన్యజీవి అనుకోవచ్చు. అంత యాంత్రికమైనది ఒక జీవితమే కాదనుకోవచ్చు. మన దృష్టిని బట్టి ఏమైనా అనుకోవచ్చు.

కానీ మనుషుల కష్టసుఖాలు పేపర్లో ఒకటో రెండో 'కాలం'ల వార్తలుగా మారిపోవడం తప్పనిసరి అని గుర్తించినా, వాటిని తన మది నుండీ తన జ్ఞాపకాల నుండీ తరిమి వేయలేని విలేఖరి ఏం చేయాలి? తాను పని చేసేది మామూలు ప్రాంతం కానట్టయితే, బరువయిన కథలకు నిలయమైన ఆదిలాబాద్ బొగ్గు గనుల సీమ అయితే, మనసులో ఆ బరువును పెంచుకొని ఎన్నాళ్లు ఊరకుండాలి?

ఆ జ్ఞాపకాలు బద్దలై కథలు కాక తప్పదు. వాటిని కథకులకు చెప్పి రాయించవచ్చు. తానే కథా రచన అలవరచుకొని రాయవచ్చు. లేదా విన్నది విన్నట్టు - పేర్లు, స్థలాలు కొంచెం మార్చి (ప్రైవసీ మీద గౌరవం కొద్దీ కావచ్చు, పరువునష్టం దావాలంటే భయంకొద్దీ కావచ్చు, పోలీసోళ్లు సాహిత్యం సహితం చదువుతారన్న స్పృహకొద్దీ కావచ్చు) - రాసి, ఇదిగో నేను విలేఖరిగా రాయలేకపోయిన పూర్తి కథ ఇది అని మన ముందుంచవచ్చు.

మునీర్ ఈ చివరి మార్గం ఎంచుకున్నాడు. ముడిసరుకును కథగా మలచకుండా ముడిసరుకుగానే అందియ్యడాన్ని విమర్శించే వాళ్లుంటారు. ఇది కూడ ఒక సాహిత్య ప్రక్రియేనని విశ్లేషించే వాళ్లుంటారు. ఎవరేమనుకున్నా మునీర్ తన మనసులోని బరువు దించుకున్నాడు. రచయితలంతా నిజానికి ఈ పనే చేస్తారు. రచనకు సామాజిక ప్రయోజనాలు ఎన్నయినా ఉండవచ్చుగానీ రచన వల్ల రచయితకుండే ప్రయోజనం ఇది. సాహిత్యం స్వభావ స్వరూపాలను నిర్ణయించటంలో ఈ ప్రయోజనానికీ పాత్ర ఉంటుంది. అది సాహిత్యమా కాదా, అభ్యుదయమా కాదా అని తర్కించడం విమర్శకుల వంతు.

ఆదిలాబాద్ బొగ్గుగనుల జీవితంతో పరిచయం లేని వాళ్లు ఈ వార్తా కథనాలకు ఏ విధంగా స్పందిస్తారో చెప్పలేను. బాగా దూరంగా బ్రతికే వాళ్లను ఈ కథనాలు పెద్దగా కదిలించకపోవచ్చు. (రాజకీయ పక్షపాతం కదలిక వంటి అనుభూతి కొంత కలిగించవచ్చుననుకోండి.) అటువంటప్పుడు వాళ్ల కోసమైనా ఇంకెందు కోసమైనా మునీర్ తన కథనాన్ని తన నిత్య జీవిత భాషలో స్వచ్ఛంగా చెప్పకుండ తన వృత్తి కోసం తాను అలవరచుకున్న దినపత్రికల తెలుగుతో కలగలపి చెప్పడం అనవసరమేమో!

# ఫ్యాక్షన్లు - ప్రజా ఉద్యమాలు

వేంపెంట మారణకాండ గురించి అర్ధ సత్యాలతో (పూర్తి అసత్యాలతో అనలేము) రిపోర్ట్ చేసిన అంశాలను విమర్శిస్తూ పత్రికలలో రాసిన వారిపై ఇప్పుడు రెండు విచిత్రమైన అభియోగాలతో ఒక ప్రచారం నడుస్తున్నది. ఒకటి, వాళ్ళు బుడ్డా వెంగళరెడ్డి గురించి ఏం మాట్లాడడం లేదనీ, రెండు ఊచకోతలో చనిపోయిన దళిత బహుజనుల పట్ల వాళ్ళు కనీస మానవత్వాన్ని ప్రదర్శించడం లేదని. ఈ ప్రచారం చేసే వాళ్ళకున్నంత పెద్ద వదంతుల యంత్రాంగం మాకు లేదు కాబట్టి దీనిని పూర్తిగా ఎదుర్కోవడం మాకు సాధ్యం కాదుగానీ ఎక్కడో ఒక చోట జవాబు చెప్పక తప్పదు.

మానవత్వం సంగతి ముందు మాట్లాడుకుందాం. రాయలసీమ ఫ్యాక్షన్ కొట్లాటలలో జరిగే హత్యలకు మానవత్వంతో స్పందించాలని వీళ్ళు కొత్తగా కనుక్కున్నారు. రాయలసీమలో ఫ్యాక్షన్ హత్యలు ఇప్పటికే వేలాదిగా జరిగాయి. వాటిలో ఎక్కువగా చనిపోయింది పేదలు, దళిత బహుజనులే. ఇప్పటిదాకా ఈ ప్రజా సంఘాలేవీ వాళ్ళ కోసం కన్నీళ్ళు పెట్టలేదు. వాళ్ళను ఎంత ఘోరంగా ఎంత క్రూరంగా చంపారో ఒక్కొక్క మృతుడినీ ఉదాహరణగా తీసుకొని హృదయ విదారకంగా వర్ణిస్తూ ఉపన్యాసాలు ఎన్నడూ ఇవ్వలేదు. వాళ్లను తిరిగి ఊరు చేర్పించే ప్రయత్నం చేయలేదు. వాళ్ళ హత్యకు నిరసనగా నెల్లూరు నుండి శ్రీకాకుళం దాకా టెంట్‌లు వేసి ధర్నాలు చేయలేదు.

నిన్నటి దాకా లేని 'మానవత్వం' ఈ రోజు పుట్టుకురావడానికి కారణం నిజమైన మానవత్వమూ కాదు, దళిత బహుజనుల పట్ల వారికున్న ప్రేమా కాదు. పీపుల్స్‌వార్‌కు దెబ్బతగిలిందనే వారిలో ఈ మేల్కొలుపు. ఎప్పుడో ఒకప్పుడు మేల్కొన్నారు కదా అంటే నాకేమీ అభ్యంతరం లేదుగానీ దానికి మానవత్వం అని పేరు పెట్టుకోకుండా ఉంటే మంచిది.

వేంపెంట మృతుల పట్ల - కేవలం ఒక పక్షం మృతుల పట్ల కాదు, మృతులందరి పట్ల సానుభూతి ఉంది కాబట్టే, తమ అనాలోచిత వైఖరి వల్ల ఇంతటి మారణకాండకు అవకాశం కల్పించిన వారినందరినీ విమర్శించడం అవసరం అని అనుకుంటున్నాం. రాయలసీమ ఫ్యాక్షన్ల గురించి కొత్తగా తెలుసుకుంటున్న వాళ్ళకు బుడ్డా వెంగళరెడ్డి మాత్రమే ఫ్యాక్షనిజానికి ప్రతినిధిగా కనిపిస్తాడు. కానీ నిజమైన సమస్య అతని ఫ్యాక్షనిజం కాదు, వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఫ్యాక్షనిజం కాదు, పరిటాల రవి ఫ్యాక్షనిజం కాదు. నిజమైన సమస్య ప్రజలలో ఉన్న ఫ్యాక్షనిజం. ఫ్యాక్షన్ సంస్కృతి రాయలసీమ ప్రజాజీవిత సంస్కృతిలో భాగం. ప్రజలు కేవలం ఫ్యాక్షనిస్టుల చేత వాడుకోబడరు. వారంతటవారే తెలిసి తెలిసీ ఫ్యాక్షన్లలో భాగం అవుతారు. అప్పుడప్పుడు కొంత నిస్సహాయత దీనికి తోడవుతుంది. ఒక్కొక్కసారి అదే ప్రధానం కూడ కావచ్చు. కానీ చాలా భాగం తమ మధ్య ఉన్న చిన్నా పెద్ద కొట్లాటలను ఫ్యాక్షన్ పద్ధతిలో పరిష్కరించుకోవడానికీ, చిన్నా పెద్ద ప్రయోజనాలు పొందడానికీ తెలిసే ఫ్యాక్షన్లలో భాగం అవుతారు. (వీటిలో కొన్ని న్యాయమైన ప్రయోజనాలు కూడ ఉండవచ్చు.) ఒక రకంగా చెప్పాలంటే ఫ్యాక్షనిస్టులు ప్రజలను వాడుకున్నట్టే ప్రజలు కూడ ఫ్యాక్షనిస్టులను వాడుకుంటారు. ఎటొచ్చీ ఇది ఇరువైపులా సమానంగా ఉండదు. ఏ రకంగా వాడుకుంటారు, అది ఏ ఫలితాలకు దారితీస్తుంది, దాని నష్టాన్ని ఎవరు భరిస్తారు అనేది ఫ్యాక్షన్లలో భాగమయ్యే ప్రజలు కాదు ఫ్యాక్షనిస్టులు నిర్ణయిస్తారు. నష్టాన్ని భరించేది ఫ్యాక్షన్‌లలో భాగమయ్యే సామాన్య ప్రజలే కాని వారు 'అమాయక ప్రజలు' కారు. ఎక్కువ భాగం తెలిసీ తమ సంకుచిత ప్రయోజనాల కోసం (ఒక్కోసారి న్యాయమైన ప్రయోజనాల కోసం కూడ) లేక సంప్రదాయక అనుబంధాల వల్ల ఫ్యాక్షన్లలో భాగమై నష్టపోతారు. వీళ్ళు అత్యధిక భాగం పేదలు, లేదా దిగువ మధ్యతరగతికి చెందినవారు. దళిత బహుజన కులాలకు చెందినవారే కాక కొంత మేరకు చిన్న రైతులయిన రెడ్లు కూడ (ముఖ్యంగా కడప, తూర్పు కర్నూలు ప్రాంతాలలో) ఫ్యాక్షన్లకు బలి అవుతుంటారు. మూర్ఖత్వం వాళ్ళదే అయినా కూడ వాళ్ళు అనుభవించే నష్టం

# నియోగి సంస్మరణ

సెప్టెంబర్ 28 శంకర్ గుహ నియోగి చనిపోయిన రోజు.

అతను హత్య చేయబడ్డాడు. ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలోని కంపెనీల యజమానులతనిని కిరాయి హంతకుల చేత హత్య చేయించారు. వాళ్లకూ వీళ్లకూ కూడ సెషన్స్ కోర్టు శిక్షలు వేసిందిగానీ జబల్‌పూర్‌లోని హైకోర్టు బెంచి అందరినీ విడిచిపెట్టింది.

నియోగి అసాధారణమైన కార్మిక నాయకుడు. మొదటి అసాధారణమైన విషయమేమిటంటే అతను కార్మిక నాయకుడు మాత్రమే కాడు. అతను నడిపిన కార్మిక ఉద్యమం కేవలం కార్మిక ఉద్యమం కాదు. ప్రస్తుతమున్న సమాజం కన్నా భిన్నమైన సమాజం ఏ విధంగా ఉంటుందో ప్రజా ఉద్యమాలు కొంతమేరకైనా నిర్మాణాత్మకంగా చూపించాలని నియోగి నమ్మాడు. ఎవరి బాగు వారు చూసుకోవడమే హేతుబద్ధమైన ఆలోచన అనే పెట్టుబడిదారీ తర్కాన్ని అసహ్యించుకుంటే చాలదు. దానికి ప్రత్యామ్నాయం కేవలం ఒక ఆదర్శం కాదనీ, వట్టి ఆవేశం అసలే కాదనీ, అది మనుషులకు సాధ్యమయ్యే జీవన శైలేననీ చూపించినప్పుడే మనకున్న అసహ్యాన్ని పదిమందిలోనూ కలిగించగలుగుతాం.

మనుషులు శ్రమనూ బాధ్యతనూ సంపదనూ సమష్టిగా పంచుకునే జీవితాన్ని నిర్మించి చూపించడం సులభం కాదు. ప్రస్తుతం ఉన్న దోపిడీ వ్యవస్థలో అక్కడక్కడ స్థానికంగా ఆదర్శవంతమైన జీవన

పరిస్థితులను రూపొందించడం, రూపొందించి నిలబెట్టడం అసాధ్యమని దీనిని వివరించబోతారు. దోపిడీ వ్యవస్థ లేకున్నా, కొత్తగా 'అప్పుడే తయారు చేసిన' మనుషులను మన చేతిలో పెట్టినా, అది కష్టమే. దాని అర్థం నిరాశతో ఈ ప్రయత్నాన్నే వదులుకుందామని కాదు. ప్రస్తుత వ్యవస్థలో అసాధ్యంగానీ ఈ వ్యవస్థను కూలదోసిన తరువాత సులభమేననుకోవడం కంటే ఎప్పుడయినా కష్టమేనని గుర్తించి ఇప్పటినుండే సాధ్యమైన మేరకు ఒక ప్రత్యామ్నాయ జీవన విధానాన్ని నిలబెట్టడం ఈ ప్రయత్నానికి చాలా ఉపయోగపడుతుంది. మనం మంచి కమ్యూనిస్టులు కాలేకపోవడానికి 'వ్యవస్థ' మాత్రమే కారణం కాదని మన మనసులోకి చూసుకుంటే మనకందరికీ తెలుస్తుంది. అట్లాగని మితిమీరిన స్వప్రయోజనం, అది వ్యక్తిత్వానికి కేంద్రమయితే వచ్చే ద్వేషం, ఈర్ష్య - ఇవే మనల్ని అన్ని వేళలా నడిపించవని కూడ మనకు తెలుసును. మనిషికి సాధ్యమయ్యే చెడును అధిగమించి మనిషికి సాధ్యమయ్యే మంచిని నిలబెట్టడం ఎప్పుడయినా కష్టమే, కానీ ఎప్పుడూ అసాధ్యం కాదు. ఎంత సాధ్యమవుతుందనే దాని మీద పరిసర పరిస్థితుల ప్రభావం ఉండదని కాదు. ఉంటుంది. కానీ అదే సర్వం అనుకుంటే భవిష్యత్ గురించి మనం చూపించే ప్రత్యామ్నాయ చిత్రం వట్టి ఊహాచిత్రంగానే ఉండిపోయి ఎవ్వరినీ పెద్దగా ఆకర్షించదు.

శంకర్ గుహ నియోగి ఆలోచనల వెలుగులో ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కార్మికులు, ఇతర ప్రజలు నిర్మించిన రకరకాల సహకార సంస్థలు ఆ భవిష్యత్తును, ఆ ప్రత్యామ్నాయాన్ని కొంచెం దగ్గరికి తీసుకొచ్చి చూపించాయి. ఆ ప్రయోగాలలో ఉండే సమస్యలను ఇప్పటినుండే దగ్గరగా చూడడం కూడ వాటిని ప్రజాస్వామికంగా పరిష్కరించుకునే కృషికి, ఆలోచనకు తోడ్పడుతుంది. ఇప్పుడంతా అసాధ్యమేననీ, 'ఆ తరువాత' సులభసాధ్యమనీ అనుకుంటూ ఉంటే 'ఆ తరువాత' సమస్యలు ఒక్కసారిగా ముందుకొస్తే వాటిని అర్థం చేసుకోలేక ప్రతీఘాతుక శక్తులకు అంటగట్టి బలప్రయోగంతో అణచివేసే వైఖరే దానికి జవాబయ్యే ప్రమాదం ఉంది.

విభిన్న సమస్యలను జోడించి పోరాటం చేయటం శంకర్ గుహ నియోగి చేపట్టిన రాజకీయ ప్రయోగ విశేషాలలో మరొకటి. కార్మికులు రైతులతో మమేకం కావాలనీ, రైతాంగం ఆదివాసులతో మమేకం కావాలనీ అనడం, వినడం కొత్త కాదు. కాని నిజానికి ఈ మమేకం అనేది ఉంటే మానసిక స్పందన రూపంలో మాత్రమే ఉంటున్నది. పూర్తిగా ఒక పోరాటం మరొక పోరాటంతో ఏకం కావడం అసంభవమే కానీ ఇంతకంటే బలమైన సంఘీభావం మాత్రం సాధ్యమే. కానీ ఒకే

# పాత ప్రశ్నలే మరొకసారి

అక్టోబర్ 31వ తేదీ పొద్దున్న కరీంనగర్ జిల్లా కొయ్యూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాదంపల్లి సమీపంలో జరిగిన 'ఎన్‌కౌంటర్' గురించి కొంచెం మాట్లాడుకోవడం అవసరం.

అది మల్హార్ మండలంగా నామాంతరం చెందిన తాడిచెర్ల మండలంలోని అటవీ ప్రాంతం. ఆ ప్రాంతాన్ని పాలనా వ్యవస్థ విడిచిపెట్టి వెళ్లిపోయి చాలా కాలం అయింది. కావడానికి తాడిచెర్లే ఇప్పటికీ ఆ మండలానికి కేంద్రం. అయితే మంథని నుండి మహదేవ్‌పూర్ పోయే రాష్ట్ర రహదారి నుండి పక్కకు తిరిగి 6 కిలోమీటర్ల డాంబర్ రోడ్డు, 6 కిలోమీటర్ల కచ్చారోడ్డు దాటి మీరు తాడిచెర్ల చేరుకుంటే అక్కడ మీకు మండల పాలనా వ్యవస్థ ఏదీ కనిపించదు. పోలీస్‌స్టేషన్ కొయ్యూరుకు పోయింది. ఎంఆర్‌వో, ఎంపిడివో, ఎంఇవో తదితర మండల అధికార్ల కార్యాలయాలు ఉండడానికింకా అక్కడే ఉన్నాయిగానీ ఆ అధికార్ల మకాం మంథనికి తరలిపోయింది. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ (గిర్దావర్) కాటారంలో ఉంటాడు. స్పెషల్ పోలీసు వ్యవస్థే తప్ప సాధారణ పోలీసు వ్యవస్థ (అంటే కోళ్ల దొంగతనాలు, సైకిళ్ళ దొంగతనాలు పరిశోధించే పోలీసు వ్యవస్థ) సహితం ఆ గ్రామాలలో లేనట్టే.

నక్సలైట్ల కిడ్నాప్ భయంవల్ల అధికారులెవ్వరూ ఆ మండల కేంద్రంలో ఉండడం లేదని ప్రభుత్వం అంటుంది. ఈ వ్యాఖ్యను

ఒప్పుకుంటే 'ఇద్దరికీ మధ్య ప్రజలు నలిగిపోతున్నార'ని ఒప్పుకున్నట్టవుతుందని చెప్పి దీనిని తిరస్కరించవలసిన అవసరం లేదు. నిజాన్ని గుర్తించడం వల్ల ఎవరికి నష్టమయినా దానిని గుర్తించడమే అందరికీ మంచిది. అయితే 'అన్నల' మీద తప్పు పెట్టే అవకాశం ఉంది కదా అని ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకొని చేతులు దులిపేసుకోవడాన్ని సమర్థించవలసిన అవసరం కూడ లేదు. పైన చెప్పిన 6 కిలోమీటర్ల కచ్చా రోడ్డును డాంబర్ రోడ్డుగా మార్చి, ఆ పక్క మానేరుపైన వంతెన కట్టి తాడిచెర్లను చిన్న ఓదెల మీదుగా మంథనికి కలిపినట్టయితే, ఇదే మంథని నుండి మహదేవ్‌పూర్‌కు దగ్గరితోవ అవుతుంది. అప్పుడు ఆ రోడ్లో కావలసినంత రాకపోకలుంటాయి, పాలనా వ్యవస్థ కనీసం పగటి పూట ధైర్యంగా తాడిచెర్లలో ఉండవచ్చు. తన పాలనను ప్రజలకు అందియ్యడం అవసరమనీ అది తన కర్తవ్యమనీ ప్రభుత్వం భావించినట్టయితే ఆ పని చేసి ఉండవచ్చు.

పోతే, ఎన్‌కౌంటర్ జరిగిన పద్ధతి గురించి ఇప్పటికే కొన్ని విషయాలు బయటికొచ్చాయి. చనిపోయిన ఏడుగురూ స్త్రీలే కావడం తొలుతే అందరి దృష్టినీ ఆకర్షించిన విషయం. అందరూ స్త్రీలే కావడానికొక కారణం ఉంది. పోలీసులు చెప్పినట్టు ఎదురు బొదురు కాల్పులు జరిగి ఉంటే స్త్రీలు మాత్రమే చనిపోవలసిన అగత్యం ఉండేది కాదు. కాని జరిగింది వేరే.

ముందు రోజు రాత్రి నుండి పీపుల్స్ వార్ దళ సభ్యులు 22 మంది అక్కడ ఉన్నారు. అందులో 13 మంది పురుషులు, 9 మంది స్త్రీలు, 'ఎన్‌కౌంటర్' జరిగినప్పుడు వాళ్లంతా ఒక చోట సమావేశమయి లేరు. వారి సమావేశం అప్పటికే జరిగిందో లేక ఇంకా జరగనుందో గానీ ఆ సమయంలో ఎవరి పనులలో వారు నిమగ్నమయి ఉన్నారు. స్త్రీలలో నలుగురు ఒక పక్క వాగు దగ్గర స్నానాలు చేస్తున్నారు. బట్టలు ఉతుక్కుంటున్నారు. తక్కిన స్త్రీలు పక్కనే అన్నాలు తింటున్నారు. వీళ్లు స్నానం చేస్తున్నందువల్లనేమో, మగవాళ్లు కొంచెం దూరాన ఉన్నారు.

ఆ సమయంలో వరంగల్ జిల్లాకు చెందిన స్పెషల్ పోలీసులు వచ్చారు. నక్సలైట్లున్న స్థలాన్ని మూడువైపుల నుండి సమీపించారు. మగవాళ్లున్న వైపు మాత్రమే తప్పించుకునే అవకాశం ఉండడం వల్ల మగవాళ్లందరూ (కొందరు కాల్పులు జరుపుకుంటూ) తప్పించుకోగలిగారు. స్త్రీలలో ఇద్దరు కూడ అదే దిశగా తప్పించుకున్నారు (వారిద్దరూ గాయపడ్డారని వదంతి). చనిపోయిన ఏడుగురిలో నలుగురు ఒక చోట పడి ఉన్నారు. ఇద్దరు మరొకచోట, ఒక అమ్మాయి మాత్రం కొంచెం దూరంలో పడి ఉన్నారు.

# పిల్లికి చెలగాటం

అలిపిరి ఘటనకు అవకాశం కల్పించిన భద్రతా వైఫల్యాలను గురించి విచారణ జరపమని ప్రకాశ్‌సింగ్ గారిని రాష్ట్ర ప్రభుత్వం కోరగా, ఆయన ఆ విచారణ కంటే రాజకీయ ప్రకటనలు చేస్తూ తనకు ఇచ్చిన పరిధిని దాటి వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పాలకులు కోపగించుకుంటూ ఉండవచ్చు.

సాధారణ పత్రికా పాఠకులకు ఆ ప్రకటనల పట్ల కోపం వచ్చినా రాకున్నా ప్రకాశ్‌సింగ్ గారి వ్యవహారశైలి కొంచెం ఆశ్చర్యమయితే కలిగించి ఉండాలి. ఆయనకు అప్పగించింది పూర్తిగా సాంకేతిక స్వభావం గల కర్తవ్యం కాగా ఆయన నక్సలైట్లతో మాట్లాడతాననీ, వాళ్లు కలవకపోతే వారి మిత్రులతోనయినా మాట్లాడతాననీ ప్రకటించడం, తిరుపతిలో పని ముగించుకొని హైదరాబాద్ వచ్చి ఇక్కడ దిల్‌కుష్ గెస్ట్‌హౌస్‌లో మకాం వేసి భద్రతా వ్యవస్థలతోనూ, వాటి యోగ్యాయోగ్యాలతో ఏమీ సంబంధం లేని వారిని సహితం పిలిచి మాట్లాడడం ఆశ్చర్యం కలిగించే విషయాలే మరి.

అధికారంలో ఉన్నవారి లీలలకు అలవాటుపడిన మన పత్రికా విలేఖరులు ప్రకాశ్‌సింగ్ గారిని ఈ విషయం అడిగినట్టు లేరు గానీ అడిగిన వారికి ఆయన వివరణ ఇస్తూనే ఉన్నారు.

వారికి ప్రభుత్వం ఇచ్చిన విచారణా లక్ష్యాలు రెండంట. ఒకటి, మొన్నటి అక్టోబర్ 1 నాడు అలిపిరి వద్ద ముఖ్యమంత్రి పైన హత్యా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Naxalite+Udyamam+Velugune
edalu**

* * *